


శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
సోమవారం, 24 ఫిబ్రవరి 2025






# ప్రజా గొంతును అసెంబ్లీలో వినిపిద్దాం

* ప్రజల సమస్యలు, ఆకాంక్షలను చట్టసభల్లో చర్చిద్దాం
* చర్చల్లో మన సభ్యులు చురుగ్గా పాలుపంచుకోవాలి
* మనం మాట్లాడే భాష హుందాగా ఉండాలి
* వైసీపీ భాష వద్దు
* జనసేన పార్టీ శాసనసభాపక్ష సమావేశంలో సభ్యులకు దిశానిర్దేశం చేసిన శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జనసేన పార్టీ సామాన్యుడి గొంతుగా ఉండాలి. ప్రజల సమస్యలను, ఆకాంక్షలను, ఆశలను, సంక్షేమాన్ని, చట్టసభల్లో వినిపించేలా పార్టీ తరఫున ఎన్నికైన ప్రతి శాసనసభ్యుడు, శాసనమండలి సభ్యులు చర్చల్లో పాల్గొనాలి' అని జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పార్టీ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. శాసనసభ సంప్రదాయాన్ని, మర్యాదను కాపాడుతూ హుందాగా ముందుకు వెళ్దామని చెప్పారు. చట్ట సభలలో ఎంత విలువైన చర్చలు జరిగేవో ఒకసారి అందరూ పరిశీలించాలని సూచించారు. ఎప్పటికప్పుడు సమస్యలపై పూర్తి అవగాహన పెంచుకొని చర్చల్లో పాల్గోవాలని తెలిపారు. బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి మొదలవుతున్న తరుణంలో జనసేన పార్టీ శాసనసభాపక్ష సమావేశం ఆదివారం సాయంత్రం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగింది. ముందుగా పార్టీ పీఏసీ ఛైర్మన్, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్వాగత ఉపన్యాసం చేస్తూ.. బడ్జెట్ సమావేశాల్లో పార్టీ విధివిధానాలు అనుసరించి చర్చల్లో బలంగా పాల్గొనాలని, శ్రీ పవన్ కళ్యాణ్ గారి దిశానిర్దేశంలో ముందుకు వెళ్లాలని సూచించారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రిగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అంకిత భావంతో పని చేస్తున్నారు అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం మనందరం కట్టుబడి ఉండాలని తెలిపారు. ఆ స్ఫూర్తి మనం పాల్గొనే చర్చల్లో కనిపించాలి అన్నారు. అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ ‘‘శాసనసభ్యులు మాట్లాడే ప్రతి పదం ఎంతో ప్రభావవంతమైనది. చట్టసభల్లో మాట్లాడే భాష విషయంలో, వాడే పదాల విషయంలో సభ్యులు జాగ్రత్తగా ఉండాలి. ఏ మాత్రం అభ్యంతరకర పదజాలం వాడవద్దు. హుందా అయిన భాష, గౌరవప్రదమైన పదాలను నాతో సహా ప్రతి ఒక్కరూ వినియోగించాలి. చట్టసభల్లో మనం మాట్లాడే ప్రతి విషయాన్ని ప్రజలంతా చూస్తున్నారని, వారి ఎదురుగా మనం మాట్లాడుతున్నామనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. వైసీపీ దిగజారుడు భాష వాడింది. ఆ తరహా భాష వద్దు.

* వైసీపీవి బురద రాజకీయాలు



వైసీపీ ప్రభుత్వ హయాంలో అసెంబ్లీలో వైసీపీ ప్రజాప్రతినిధులు అప్పట్లో వాడిన భాష, వ్యవహరించిన విధానం ప్రజలంతా గమనించారు. వారు పూర్తిగా బురదలో కూరుకుపోయారు. వారి బురద మనకు అంటించాలని చూస్తారు. వారి బురద రాజకీయాలకి పడకుండా, వారు రెచ్చగొట్టినా రెచ్చిపోకుండా హుందాగా వ్యవహరించాలి. వైసీపీ ప్రజాప్రతినిధులు బూతులు, అసభ్య పదజాలంతో ఈ బడ్జెట్ సమావేశాల్లో రెచ్చగొట్టినా సంయమనం పాటించండి. వైసీపీ వాళ్లు దిగజారుడు వ్యాఖ్యలు చేసినా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. వారు ఏదో అన్నారని మీరు దిగజారి ఇష్టానుసారం భాషను వాడొద్దు. స్పందించే సందర్భంలో హుందాగా సమాధానం ఇవ్వండి. చట్టసభల్లో మాట్లాడే ప్రతి మాటను జనసేన ప్రజాప్రతినిధులు ఆచితూచి వాడాలి. మనలో ఎక్కువ మంది, నాతో సహా తొలిసారి ఎన్నికైన వారు ఉన్నారు. భాష విషయంలో ఎంత జాగ్రత్తగా ఉండాలో శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, శ్రీ కొణతాల రామకృష్ణ గారు, శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గారు, శ్రీ హరిప్రసాద్ గారు గైడ్ చేయాలి.

* సీనియర్లతో మాట్లాడండి.. ప్రతి చర్చలో పాల్గొనండి

పార్టీ నుంచి ఎన్నికైన శాసనసభ్యుల్లో నాతో సహా చాలామంది కొత్తవారు. సభలో చేపట్టే ప్రతి చర్చ సహేతుకంగా జరగాలి. అసెంబ్లీలో ప్రతి నిమిషం చాలా విలువైంది. ప్రజలకు సంబంధించిన అంశాలను జీరో అవర్, ప్రశ్నోత్తరాల్లో లేవనెత్తండి. అలాగే ఇతర అంశాలకు సంబంధించి జరిగే చర్చల్లో చురుగ్గా పాల్గొనాలి. పార్టీలో సీనియర్ రాజకీయ నాయకులున్నారు. శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, శ్రీ కొణతాల రామకృష్ణ గారు, శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గారు, శ్రీ కందుల దుర్గేష్ గారు లాంటి అనుభవజ్ఞులు మనకు ఉన్నారు. ఏ అంశంలో అయినా సందేహాలు వస్తే వారితో చర్చించి, వారి సూచనలకు అనుగుణంగా ముందుకు వెళ్లండి. సభలో నడుచుకోవాల్సిన విధానం, మాట్లాడాల్సిన తీరు, సమస్యలను సభ ముందుకు తీసుకురావాల్సిన విధానం గురించి చర్చించండి. సీనియర్లతో మాట్లాడటం వల్ల సభా సంప్రదాయాలు, విలువైన సమాచారం తెలుస్తుంది. అలాగే ప్రజా సంబంధిత అంశాలపై జరిగే చర్చల్లో మాట్లాడటం కూడా ప్రధానం. సమస్యలపై సూటిగా మాట్లాడటం, సమస్యలకి పరిష్కారం చెప్పటం కూడా అవసరం.

* అధ్యయనం తప్పనిసరి

ప్రతి శాసనసభ్యుడు బడ్జెట్ ను అధ్యయనం చేయాలి. ప్రభుత్వ రాబడులు, ఖర్చులు, శాఖల వారీగా కేటాయింపులు, అప్పులు ఇతరత్ర అంశాలపై క్షుణ్నంగా తెలుసుకోవాలి. ఒకవేళ కొత్తగా ఎన్నికైన సభ్యులకు కొన్ని విషయాల్లో సందేహాలు ఉంటే సీనియర్లను అడిగి తెలుసుకోండి. బడ్జెట్ పై జరిగే పద్దుల చర్చలో పాల్గొనండి. ప్రతి ఒక్కరూ చర్చల్లో భాగస్వాములు కావాలి. సభ్యులు తమకి ఏయే శాఖలపై అవగాహన, ఆసక్తి ఉన్నాయో వాటి ఆధారంగా చర్చల్లో మాట్లాడాలి. సభ్యుల ఆసక్తి, అవగాహన వివరాలు విప్ లు సేకరించాలి. అలాగే నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను తెలుసుకొని రాష్ట్రవాప్తంగా ఆ తరహా సమస్యలు ఉంటే వాటినీ క్రోడీకరించి మాట్లాడండి. దానివల్ల ప్రతి సభ్యుడి గొంతు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ అర్థం అవుతుంది'' అన్నారు. ఈ సమావేశంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 24 ఫిబ్రవరి 2025




## జనసేన ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్



శతఘ్ని న్యూస్: గుర్రాల మడుగు సంఘం, 16వ డివిజన్ నెల్లూరు సిటీ, నెల్లూరు సిటీ 28వ డివిజన్లో జనసేన పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే భాగంగా జిల్లా పర్యవేక్షకులు ఏపి టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ సూచనలతో గునుకుల కిషోర్ సతీమణి విజయలక్ష్మి ఆధ్వర్యంలో 16వ డివిజన్, గుర్రాల మడుగు సంఘంలో మెడికల్ క్యాంపు నిర్వహించి ఈసీజీ, పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డివిజన్లో మెడికల్ క్యాంపు నిర్వహించేందుకు కృషి చేసిన గునుకుల విజయలక్ష్మి మరియు పదహారవ డివిజన్ నాయకులు నరహరి, వెంకటరమణ, డాక్టర్లకు మరియు మెడికల్ సిబ్బందికి అభినందనలు. జనసేన పార్టీ సమస్యలను ప్రశ్నిస్తూ ప్రజలకు చేరువ అయింది.ఇప్పటివరకు అభివృద్ధిని ప్రశ్నించిన జనసేన పార్టీ ప్రజలకు సేవలను అభివృద్ధిని అందించడంలో ముందడుగు వేస్తుంది. శనివారం నాదెండ్ల మనోహర్ పౌర సరఫరాల మంత్రిగా విద్యార్థులకు అంగన్వాడీ కేంద్రాలకు ఉచిత మధ్యాహ్న భోజన పథకం కింద సన్న బియ్యం సరఫరా చేయిస్తూ నాణ్యమైన సరుకులు పౌరులకు అందే విధంగా జరిగిన కార్యక్రమానికి సహకరించిన మీడియా మిత్రులకు మరియు అధికారులకు అభినందనలు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజల ప్రతి ఒక్కరికి 25 లక్షల రూపాయల భీమా వర్తింపజేసేటట్టు రానున్న ఆర్థిక సంవత్సరంలో బిల్లును ప్రవేశపెట్టనున్నారని ప్రజా రంజకమైన సాగిస్తున్న పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రజల సంక్షేమమే ఆశయంగా పనిచేస్తున్న పవన్ కళ్యాణ్ పూర్తిగా కోలుకుని ప్రజాక్షేత్రంలో మరిన్ని సేవలు సాగించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా పర్యవేక్షకులు సీనియర్ నాయకులు మల్లికార్జున యాదవ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర్ రామిరెడ్డి, కార్యాలయం ఇన్చార్జ్ జమీర్, సిటీ పర్యవేక్షకులు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, వారి సతీమణి విజయలక్ష్మి, నెల్లూరు రూరల్ పర్యవేక్షకులు చంద్రశేఖర్ రెడ్డి, జనసేన నాయకులు మురళీకృష్ణ, కృష్ణాపెన్నా జిల్లాల కో–ఆర్డినేటర్లు విజయలక్ష్మి, నాగరత్నం, హైమావతి, రేవతి, గజరాజు శాంతి కల, శాంభవి, జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, డివిజన్ నాయకులు నరహరి, వెంకటరమణ, యాసిన్, అబీద్, శ్రీకాంత్, హుస్సేన్, వెంకీ, వసీం, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన తంబళ్ళపల్లి రమాదేవి

శతఘ్ని న్యూస్: నందిగామ, కంచికచర్ల మండలం మరియు వీర్లపాడు మండలంలోని పలు జనసైనికుల కుటుంబాలను నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి పరామర్శించడం జరిగింది. కంచికచర్ల మండలం, కునికినపాడు గ్రామంలోని జనసైనికుడు మంగిశెట్టి శరత్ ఆత్మహత్య చేసుకుని మరణించగా వారి కుటుంబ సభ్యులను కలిసి తంబళ్ళపల్లి రమాదేవి పరామర్శించారు. అనంతరం వీర్లపాడు మండలం, బోదవాడ గ్రామంలోని ఎస్సీ కాలనీ నందు రెంటపల్లి మల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకొని మరణించగా వారి కుటుంబ సభ్యులను తంబళ్ళపల్లి రమాదేవి పరామర్శించారు. ఇరు కుటుంబాలకు జనసేన పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, మీకు ఎలాంటి సహాయం కావాలన్నా నాకు తెలియపరచండి అనీ, ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని వారికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మరియు వీర్లపాడు మండల అధ్యక్షులు నాయిని సతీష్ మరియు బేతపూడి జయరాజు మరియు కునికినపాడు గ్రామ సర్పంచ్ బండారుపల్లి సత్యనారాయణ జనసేన నాయకులు దేవి రెడ్డి శ్రీనివాసరావు, కంభంపాటి తిరుమలరావు, ఎర్రబడి సురేష్ మరియు జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొనడం జరిగింది.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో రఘువర్మకు జనసేన పార్టీ మద్దతు

శతఘ్ని న్యూస్: ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేస్తున్న పాకలపాటి రఘువర్మకి జనసేన పార్టీ మద్దతు ఇచ్చిందని విజయనగరం జిల్లా పార్టీ నాయకులు తెలియజేశారు. నేతలు గజపతినగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి మర్రాపు సురేష్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కొప్పుల వెలమ వెల్ఫేర్ & డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డా.మిడతాన రవి కుమార్, పార్వతీపురం ఇంచార్జి మోహన్ ఆదాడ, చీపురుపల్లి ఇంచార్జి విసినిగిరి శ్రీను అన్నారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి, ఇప్పుడు మన ప్రభుత్వం హయాంలో జరుగుతున్న ఎన్నికలలో కూటమి మద్దతు ఇస్తున్న పాకలపాటి రఘువర్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

శతఘ్ని న్యూస్: పోలవరం, త్రినేత్ర మల్టీ స్పెషాలిటీ క్రిటికల్ కేర్ వారు అందిస్తున్నటువంటి ఉచిత మెగా వైద్య శిబిరం జీలుగుమిల్లి మండల కేంద్రంలో – ఏజెన్సీ ప్రజలకు, సామాన్యులకు అందుబాటులో వైద్య సేవలను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల జనసేన ప్రెసిడెంట్ పసుపులేటి రాము, ఎంపీటీసీ నాలి శీను, ఎన్డీఏ కూటమి నాయకులు, వైద్య బృందం పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థి అలపాటిని కలిసిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: వేమూరు, పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి అలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపుకు జనసేన పార్టీ పూర్తి సహకారం అందిస్తుందని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ తెలియజేశారు. ఆదివారం పార్టీ ఐటి విభాగం నాయకులు చందు సాంబశివరావు, చవ్వాకుల కోటేష్ బాబులతో కలిసి ఆలపాటిని మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నికల ప్రచారంలో అనుసరిస్తున్న విధానాలను గురించి వివరించడం జరిగిందని అనురాధ తెలియజేశారు. ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాలో జనసైనికులు కూటమి అభ్యర్థి అలపాటి గెలుపు కోసం కృషి చేస్తున్నారన్నారు. పార్టీ ఆదేశాల మేరకు పట్టభద్ర ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్నారని ఆలపాటి గెలుపు కూటమి ప్రభుత్వం పాలనకు గీటురాయిగా ఉంటుందని వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రెండు మూడు రోజుల్లో ప్రతి ఓటర్లను కలిసి కూటమి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా ఆలపాటి వివరించినట్లు అనురాధ విలేకరులకు తెలియజేశారు. ఆయన కలిసిన వారిలో జనసేన పార్టీ ఐటి విభాగం నాయకులు చందు సాంబశివరావు, చవ్వాకుల కోటేష్ బాబు, కొండవీటి యువ కిషోర్, దేవి రెడ్డి మహేష్, తాడికొండ మురళి తదితరులు ఉన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 24 ఫిబ్రవరి 2025







## పోటీ ప్రపంచంలో యువత ముందుండాలి: డా.వంపూరు గంగులయ్య

శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు నియోజకవర్గం, గౌతమి హైస్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో జర్గిన కార్యక్రమానికి జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు గంగులయ్య ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. గంగులయ్యకి విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం పూలాభిషేకం చేస్తూ పూలబొకేలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువతే యావత్ భారతదేశానికి పునాదులుగా నిలబడతారు అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలోని ఆణిముత్యాలని వెలికి తీసి వారిని ప్రపంచానికి పరిచయం చేయడమే కాక వ్యాయామం, క్రీడలు వల్ల అనారోగ్య సమస్యలు దూరమైపోతాయన్నారు. విద్యార్థి విద్యార్థులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతున్న పాఠశాల సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆరోగ్యం సరిగ్గా ఉండాలంటే విద్యార్థిని విద్యార్థులకు జీవితాల్లో క్రీడలు అతి కీలకమైనదన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల అనారోగ్య సమస్యలు ఉండవని అలాగే ఈ క్రీడలు గ్రామ స్థాయి నుండి మండల, నియోజకవర్గ జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ప్రతి పాఠశాలలో కొనసాగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే మా లక్ష్యంమని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడమే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్యం అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టుదల అని వివరించారు. ఉన్నతమైన విద్య అందించడమే నారా లోకేష్ లక్ష్యం అని అన్నారు. విజేతలుగా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడలో మెడల్ వేసి సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే ఓటమి గెలుపుకు నాంది అని అన్నారు. గెలిచిన విద్యార్థులు మరింత స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో చక్కగా రాణించాలని అందుకు పాఠశాల నిర్వాహకులు నిత్యం క్రీడలను నిర్వహించాలని సూచించారు. అనంతరం గంగులయ్య ఆధ్వర్యంలో క్రీడా పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌతమి హైస్కూల్ యాజమాన్యం ప్రతినిధులు, పాఠశాల టీచర్లు, క్రీడాకారులు, జనసేన పార్టీ ఐటీ టీమ్ కో-ఆర్డినేటర్ సీ.హెచ్ అనిల్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ మజ్జి నగేష్, పాడేరు మండల నాయకులు కుంచే దేవేంద్ర ప్రసాద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.




## చెత్త పన్ను నుంచి ప్రజలకు విముక్తి: పెంటేల బాలాజి




శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, నగర, పట్టణాల్లో గత ప్రభుత్వం విధించిన 'చెత్త పన్ను'ను కూటమి ప్రభుత్వం రద్దు చేయటంతో ప్రజల్లో హర్షం వ్యక్తమౌతుందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. ఆదివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ నగరాలు, పట్టణాల్లో వసూలు చేస్తున్న చెత్త పన్ను నుంచి ప్రజలకు విముక్తి లభించిందని, 2024 డిసెంబరు 31 నుంచి చెత్త పన్ను రద్దు అమల్లోకి వచ్చినట్లుగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ నోటిఫికేషన్ ను జారీ చేసిందని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్నదని, ఇందులో భాగంగానే ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు చెత్తపన్నును రద్దు చేస్తున్నట్లు గతంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారని వెల్లడించారు. ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయంతో అన్ని నగర, పురపాలక సంస్థల్లో నెలకు కోట్ల మేర చెత్త పన్ను భారం ప్రజలపై తగ్గనుందని పేర్కొన్నారు. అనేక సంస్కరణల మాదిరి వైసీపీ ప్రభుత్వం చెత్తపన్ను తెరపైకి తెచ్చి ప్రజల నుంచి తీవ్ర వచ్చిందని, బహుటంగానే ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం 2021లో ప్రారంభించిన ఈ విధానంతో దాదాపు రూ.187.02 కోట్ల వరకు వసూలు చేశారని వెల్లడించారు. దీనిపై ప్రతిపక్షాలు, అన్ని వర్గాల ప్రజల వ్యతిరేకత వచ్చినా పట్టించుకోలేదన్నారు. అధికారులు, సిబ్బంది బెదిరింపులు, చెత్తను తీసుకొచ్చి దుకాణాల ముందు పారబోయడం వంటివి చేసినా జనాలు వెనక్కు తగ్గలేదు. దాంతో కొన్ని ప్రాంతాల్లో బలవంతపు వసూళ్లకు దిగారని గుర్తు చేశారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ద్వారా దీన్ని ముక్కుపిండి వసూలు చేశారని, ఎన్నికల సమయంలో కొన్ని ప్రాంతాల్లో పన్ను వడ్డింపు తగ్గించినా.. ప్రజల్లో వ్యతిరేకత మాత్రం తగ్గలేదన్నారు. చివరకు చెత్త పన్నులోనూ గత పాలకులు అవినీతికి పాల్పడ్డారని, చెత్త పన్ను వసూళ్లలోనూ ఈ అవినీతి చోటు చేసుకుందన్నారు. వైసీపీ ప్రభుత్వ పతనానికి చెత్తపన్ను విధింపు కూడా ఒక కారణమని పేర్కొన్నారు. ప్రస్తుతం చెత్త పన్నుతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయని పేర్కొన్నారు.

## నరసాపురంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

శతఘ్ని న్యూస్: నరసాపురం, కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి, పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించాలని కోరుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా, ఆదివారం ప్రభుత్వ విప్ మరియు నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఆంధ్రప్రదేశ్ మైనారిటీ సలహాదారులు, మాజీ శాసనమండలి చైర్మన్ ఎం.ఎ.షరీఫ్ , జిల్లా జనసేన పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ చెనమల్ల చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ నరసాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఈ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం నరసాపురం నియోజకవర్గంలోని నరసాపురం పట్టణంలో 18, 19, 23వ వార్డులలో పలుచోట్ల ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్స్ ని కలిసి, కరపత్రాలను పంపిణీ చేసి, మీ 1వ ప్రాధాన్యత ఓటు పేరాబత్తుల రాజశేఖరంకు వేసి గెలిపించవలసిందిగా ఓటర్లను కోరి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన-టిడిపి పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, జక్కం శ్రీమన్నారాయణ, వలవల నాని , శంకు భాస్కర్ నాయుడు, పోలిశెట్టి నళిని, దొండపటి స్వాములు, మల్లాడి మూర్తి, చక్రవర్తి, గ్రంధి నాని, దేవరపు సుబ్బారావు, అడ్డాల శ్రీను మరియు జనసేన-టిడిపి-బిజెపి నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బాలాజీ మార్ట్ ప్రారంభోత్సవం



శతఘ్ని న్యూస్: మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం వీరఘట్టం మండల పరిధిలో పెట్రోల్ బంక్ పక్కన అల్లు గణపతి వారి బాలాజీ మార్ట్ ఓపెనింగ్ కార్యక్రమంలో భాగంగా పాలకొండ నియోజకవర్గ ఎన్.డి.ఏ కూటమి శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ సోదరులు, పాలకొండ నియోజకవర్గ మాజీ టీడీపీ ఇంచార్జ్ & మాజీ తోటపల్లి చైర్మన్ నిమ్మక పాండురంగ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ డీసీబీ కో-ఆపరేట్ చైర్మన్ గౌర్రిల గౌరు నాయుడు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి జనసేన జానీ, నీటి సంఘం అధ్యక్షులు చింత ఉమ, కూటమి కార్యకర్తలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ బాలాజీ మార్ట్ ప్రొప్రయిటర్ అల్లు గణపతి, నూతన బిజినెస్ బాలాజీ మార్ట్ మంచి అభివృద్ధి పదంలో నడవాలి అని వీరఘట్టం మండల పరిధిలో ఒక మంచి వ్యాపారం తీసుకొచ్చినందుకు గణపతిని అభినందించారు.

## ఘనంగా నూతన కార్యాలయ ప్రారంభోత్సవం



శతఘ్ని న్యూస్: కర్ణాటక కోలార్ జిల్లాలో జరిగిన కొత్త ఆఫీస్ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల కర్ణాటక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు సేవా సంఘ రాష్ట్ర అధ్యక్షుడైన మురళి గౌడ మాట్లాడుతూ ఆరు సంవత్సరాల నుంచి పవన్ కళ్యాణ్ పేరులో కర్ణాటక ఆంధ్రప్రదేశ్ ఉన్న జనసేన కార్యకర్తలకి ఏ కష్టమొచ్చినా కూడా కర్ణాటక తరపున మా వంతు అనే సహాయాలు చేసుకొని వస్తున్నాము. ముందుటి రోజుల్లో కూడా అలాగే ముందుకు నడిపిస్తాము. అయితే కర్ణాటకలో ఉన్న పవన్ కళ్యాణ్ అభిమానులకు ఒక ఆశ ఉంది. పవన్ కళ్యాణ్ భారతదేశం గర్వించదగ్గ నాయకుడని, వచ్చే రోజుల్లో జనసేన పార్టీ అనేది కర్ణాటకలో కూడా రావాలని, అలాంటి వ్యక్తి భారతదేశానికి కావాలని కర్ణాటకలో ఉన్న అభిమానుల కోరిక అని, కర్ణాటకకి జనసేన పార్టీ వస్తుందంటే ఎంత కష్టమైనా పడడానికి కర్ణాటకలో ఉన్న అఖిల కర్ణాటక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు సేవా సంఘంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎల్లప్పటికీ సిద్ధంగా ఉంటామని తెలియజేస్తున్నానని అన్నారు. కర్ణాటకలో ఉన్న అన్ని నియోజకవర్గాలకు బట్ట బ్యాగులని అందించడం జరిగినది. ఈ కార్యక్రమానికి తరలివచ్చిన జన సాగరాలకి భోజనాల్లో వ్యవస్థ కూడా చేయడం జరిగినది. ఈ కార్యక్రమం అద్భుతంగా నిరూపించిన వాళ్ళు కోలార్ జిల్లా అధ్యక్షుడు ఎంపీ ఎస్ మంజునాథ్, ములభాగులు తాలూకా అధ్యక్షులు సుబ్రమణి, ఉపాధ్యక్షులు మంజునాథ్ కార్యకర్తలు రాష్ట్ర గోరువా అధ్యక్షులు మంజునాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, రాష్ట్ర సలహా అధ్యక్షుడు సంతోష్, బెంగళూరు నగర అధ్యక్షుడు మంజునాథ్, కన్నడ ఫిలిం నిర్దేశకులు రాజు, కులం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదర్శ్, కోలార్ జిల్లా ఉపాధ్యక్షుడు మధు, శ్రీనివాసపురం తాలూకా అధ్యక్షులు రమే గౌడ, బంగారు పెట్టే తాలూకా అధ్యక్షులు శశి కిరణ్, పదాధికారులు యారబ్, కిరణ్, మూర్తి, గంగాధర్, మునీంద్ర, మంజు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 24 ఫిబ్రవరి 2025





## ఎమ్మెల్సీ ప్రచారంలో పాల్గొన్న తోట సుధీర్



శతఘ్ని న్యూస్: కాకినాడ, ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం కోసం ఆదిత్య విద్యాసంస్థలో గ్రాడ్యుయేట్ ఓటర్లతో ఏర్పాటు చేసిన మీటింగ్ లో కాకినాడ సిటీ జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ తో కలిసి ఆదిత్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే మరియు ఎమ్మెల్సీ శేషారెడ్డి, జిల్లా కమిటీ ప్రతినిధులు, దిశ కమిటీ సభ్యులు, కాకినాడ కమిటీ సిటీ ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, వీరమహిళలు, మత్స్యకార వాడ బలిజ కమిటీ ప్రతినిధులు, జనసైనికులు, నాయకులు, కార్యకర్తలు కూటమి ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దత్తుగా తమ అమూల్యమైన ఓటును మొదటి ప్రాధాన్యతగా బ్యాలెట్ పేపర్ నందు మొదటివరుసలో వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించమని గ్రాడ్యుయేట్ ఓటర్లను అభ్యర్థించి కూటమి అభ్యర్థి విజయం కోసం ప్రచారంలో పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్లను మర్యాదపూర్వకంగా కలసిన భాను కిరణ్



శతఘ్ని న్యూస్: ఆత్మకూరు నియోజవర్గం, సంగం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు మరియు జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మరియు ఆత్మకూరు నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు దాడి భాను కిరణ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ని కలిసి ఆత్మకూరు నియోజకవర్గంలోని సంగం మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో జనసేన పార్టీని బలంగా బలోపేతం చేస్తానని దాడి భాను కిరణ్ తెలియజేయడం జరిగింది.

## క్షతగాత్రులను పరామర్శించిన రామ శ్రీనివాస్



శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా, రాయచోటి నుండి టి.సుండుపల్లి రోడ్డుపై శిబ్యాలకు సమీపాన ట్రక్కు బోల్తా పడి పలువురికి తీవ్ర గాయాలయ్యాయి గాయాలైన వ్యక్తులను రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తరుణంలో రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ అక్కడికి వెళ్లి బాధితులను పరామర్శించారు. వివరాలు రాయచోటి మాధవరం నుండి సుండుపల్లికి పెళ్లి సారి ఎత్తుకొని ట్రక్కులో సుమారు 15మంది ప్రయనిస్తుండగా శిబ్యాలకు సమీపంలో సంఘటన చోటుచేసుకుంది. ఈ సందర్భంగా రామ శ్రీనివాస్ గాయాలయిన వారికి మనోధైర్యం కల్పిస్తూ మెరుగైన చికిత్స అందించాలని వైద్యాధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనసేన శ్రేణులు పవన్ కుమార్, చరణ్, రెడ్డిప్రసాద్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాల్వ పూడిక తీత..!



శతఘ్ని న్యూస్: నరసాపురం పరకాల శేషావతారం కాల్వ పనులు ఆదివారం పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ గుబ్బల మార్రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కాలువపై శ్రద్ధ చూపకపోవడంతో కాలువ మొత్తం పూడి పోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆదేశాల మేరకు తీర ప్రాంతాలకు సాగు, త్రాగు నీరు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నరసాపురం నుండి పితాని వారి మెరక వరకూ మూడు కిలోమీటర్లు పూడిక తీత పనులు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని శివారు ప్రాంతాల ప్రజలకు సాగునీరు, తాగునీరు సమృద్ధిగా అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పూడికతీత, గుర్రపుడెక్క తొలగింపు పనుల్లో అలసత్వం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

## ఏర్పేడు మండల జనసేన నాయకుల ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలం వికృతమాల గ్రామంలో ఉన్న నీలాద్రి అపార్ట్మెంట్స్ లో జనసేన పార్టీ ఏర్పేడు మండలం ఇంచార్జి కిరణ్ కుమార్ రామిశెట్టి ఆధ్వర్యంలో వికృతమాల జనసేన నాయకులు పర్యవేక్షణలో జరిగిన ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ 2022 నుండి ఇప్పటి వరకు కష్టపడుతూ పార్టీ సిద్ధాంతాలను పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలల్లోకి తీసుకువెళ్తూ కార్యకర్త నుండి సోషల్ మీడియా ఇంచార్జి వరకు వచ్చారు. ఒక పక్కన చిన్నపాటి ఉద్యోగం చేసుకుంటూ, ఒక్క పక్క రాజకీయం ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పై అధికారులకు తీసుకెళ్తూ ఉన్న వంశీకి పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి కిరణ్ కుమార్, జనసేన పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి వంశీ, మండల నాయకులు పాల్గొన్నారు.

## కొవ్వూరు టౌన్ లో కూటమి నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: కొవ్వూరు నియోజకవర్గం, కొవ్వూరు పట్టణంలోని మూడవ వార్డు మరియు నాల్గవ వార్డుల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ క్యాంపియన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కూటమి పట్టభద్రుల ఎం.ఎల్.సి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంని పరిచయం చేస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన, మెగా డిఎస్సీ, ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షన్స్ ఇంకా మన ప్రభుత్వం చేపట్టిన మరియు చేపట్టబోతున్న అన్ని పథకాల గురించి వివరిస్తూ తమ ప్రాధాన్యత ఓటు బ్యాలెట్ లో రాజశేఖరం పేరు ఎదురుగా 1 అంకెను మాత్రమే వేయమని ప్రతి ఓటర్ కి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కొవ్వూరు టౌన్ 4వార్డ్ ఇంచార్జ్ బొంత కిషోర్, తెలుగుదేశం పార్టీ కొవ్వూరు టౌన్ 3వార్డ్ ఇంచార్జ్ కొక్కిరపాటి వెంకటేష్ (లాఠీ), మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ పెనుమాక జయరాజ్, జనసేన పార్టీ కొవ్వూరు టౌన్ నాయకులు పోలిశెట్టి శివ మరియు కూటమి అభ్యర్థులు కార్యకర్తలు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాము టిఫిన్స్ & కర్రీ పాయింట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: అమలాపురం, ఏ.వేమవరం నందిబొమ్మ సెంటర్ లో రాము టిఫిన్స్ & కర్రీ పాయింట్ నూతన వ్యాపార ప్రారంభోత్సవంలో ఛాంబర్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ, మునిసిపల్ ప్రతిపక్ష నాయకులు ఏడిద శ్రీను, మణెమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.



SRI TV శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 24 ఫిబ్రవరి 2025



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 24 ఫిబ్రవరి 2025





## ఘనంగా ఉరిటి లక్కి గోవింద్ పుట్టినరోజు వేడుకలు



శతఘ్ని న్యూస్: పెందుర్తి జనసేన పార్టీ ప్రచార కమిటీ మెంబర్ ఉరిటి లక్కి గోవింద్ పుట్టినరోజు సందర్భంగా లక్కి యువసేన టీం ఆధ్వర్యంలో ఉదయం ఆంజనేయ స్వామి టెంపుల్ వద్ద 108 కొబ్బరికాయలు కొట్టి లక్కి గోవింద్ పేరు మీద అర్చన చేయించడం జరిగింది. తదనంతరం ఆకార్ బాలికల సంరక్షణ కేంద్రంలో బాలికలకు కూటమి నాయకులందరి ఆధ్వర్యంలో వారికి అల్పాహారాన్ని ఇవ్వడం జరిగింది. పెందుర్తి మండల గవర్నమెంట్ హాస్పిటల్ లో పేషెంట్ల అందరికీ ఫ్రూట్స్ ఇవ్వడం జరిగింది. ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు మనందరి ప్రియతమ నాయకులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు చేతుల మీదగా పెందుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ప్రచార కమిటీ మెంబర్ ఉరిటి లక్కీ గోవింద్ పుట్టినరోజు సందర్భగా కేక్ కట్ చేయడం జరిగింది. తదనంతరం దారా లావ పైడితల్లి అమ్మవారిని దర్శించుకుని మిత్రులు అభిమానులు శ్రేయోభిలాషుల ఉమ్మడి మహా కూటమి నాయకులు మధ్య కేక్ కట్ చేసి విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెందుర్తి జనసేన ముఖ్యనాయకులు వార్డ్ అధ్యక్షులు, జనసైనికులు, వీరమహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కోటిబాని శ్రీను, తెలుగుదేశం నాయకులు నమ్మి అశోక్, నంబారు రాజేష్, బాదంపూడి కృష్ణ, జనసేన నాయకులు చీర రాజు, ఉరిటి శ్రీను, బమ్మడి త్రినాథ్, దాకారపు శ్రీను, బొబ్బిలి శేఖర్, హర్షవర్ధన్, ప్రకాష్, పల్ల కళ్యాణ్, కృష్ణ, గోపాల్ తదితరులు పాల్గొనడం జరిగింది.





SRI TV MEDIA NETWORKS LLP, Hyderabad, Ph,: +91 9440176789, info@sritvtelugu.com www.sritvtelugu.com